

మధ్యాహ్న భోజన పథకం

## ఏలాంటి లోటుపాట్లు చూడాలి

పకడ్బందీగా అమలయ్యేలా పర్యవేక్షించాలి

విద్యాధికారులను ప్రధానోపాధ్యాయులను ఆదేశించిన కలెక్టర్



2

## అర్హులందరికీ ఇళ్లు

జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పట్టణ, గ్రామీణ సమాజంలోని బలహీన, తక్కువ ఆదాయ వర్గాలు, పేదలకు అందుబాటు ధరలో 2

నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 18 ఆగస్టు 2024 పేజీలు 8

# స్వచ్ఛతతోనే ఆరోగ్యం





- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర
- పరిశుభ్రత, పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు
- స్వభావంలో, సంస్కారంలో స్వచ్ఛత ఉండాలి
- స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ భారత్ దిశగా అడుగులేసే తరుణంలో, స్వచ్ఛ విజయవాడ వైపు మరో ముందడుగు వేస్తూ సెప్టెంబర్ 17, 2024 నుండి అక్టోబర్2, 2024 వరకు జరిగే "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమం విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మాకినేని బసవ పున్నయ్య స్టేడియం అజిత్ సింగ్ నగర్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పిలుపుమేరకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, అందరి సమక్షంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, స్వచ్ఛ విజయవాడ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి.సమరం ముందుగా స్వచ్ఛత హి సేవ పోస్టర్ను, బెలూన్స్‌ను విడుదల చేసి స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా మిగతా 6లో

యాక్సిడెంట్లకి నిలయంగా..

## వెంకట సాయి ఫుడ్ ప్లాజా

- మామూళ్లు మత్తులో అధికారులు
- నెలకి 3 నుంచి 5 యాక్సిడెంట్లు జరుగుతున్న పట్టించుకోని అధికారులు
- 50 మీటర్లు దూరంలోనే అండర్ పాస్.. గౌరవరంలో డివైడర్‌ని మూసివేసిన అధికారులు..
- ఫుడ్ ప్లాజా వద్ద డివైడర్‌ని ఎందుకు మూసి వేయట్లేదు అంటు ప్రశ్నిస్తున్న స్థానికులు..

2లో









## ప్రయాణం అంటేనే నరకం

- ప్రతి ఐదు మీటర్లకు గుంతలే దర్శనం
- నెహ్రూ సెంటర్ నుంచి ఒక కిలోమీటర్ మేర బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం
- ఎన్నికల ముందు హడావిడిగా తాత్కాలికంగా బీటీ రోడ్డు నిర్మాణం
- ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం
- గుంటలుగా ఉన్న జుజ్జూర్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)



## అర్హులందరికీ ఇళ్లు..





గృహాలను అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. మంగళవారం ఉదయం భారత ప్రధాని నరేంద్ర మోదీ ఒడిశాలోని భువనేశ్వర్ లో ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన – అర్బన్ 2.0 పథకమును లాంచనముగా ప్రారంభించారు. కృష్ణాజిల్లా నుంచి కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్నారు. దేశ ప్రధాని భువనేశ్వర్ లోని ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన – అర్బన్ 2.0 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంను వీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని గృహ లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలు, అదేవిధంగా మంజూరు అయిన గృహాలకు మొదటి విడత నగదు విడుదల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ వెంకట్రావు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం అంటేనే నరకం

**ప్రతి ఐదు మీటర్లకు గుంతలే దర్శనమిస్తాయి**

**నెహ్రూ సెంటర్ నుంచి ఒక కిలోమీటర్ మేర**

**బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం**

**సిమెంట్ రోడ్డుగా మారుస్తామని చెప్పి వేయలేని దుస్థితి**

**ఎన్నికల ముందు హడావిడిగా తాత్కాలికంగా బీటీ రోడ్డు నిర్మాణం**

**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం**

**గుంటలుగా ఉన్న జుజ్జూర్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి**



నందిగామ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ : స్థానిక నెహ్రూ సెంటర్ నుంచి జుజ్జూరు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి దాదాపుగా ఒక కిలోమీటర్ దూరం వరకు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ రహదారి గుండానే మండల కేంద్రమైన కంచికచర్ల నుంచి వీరులపాడు మండల పరిధిలోని గ్రామాలకు ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అంతే కాకుండా కంచికచర్లకు చెందిన వసంత కాలనీ, ఇందిరా కాలనీ, మోడల్ కాలనీ, ప్రణీత కాలనీ వాసులు కూడా ఈ రోడ్డు మార్గంలోనే ప్రయాణించాల్సి ఉంది. ఈ రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించాలన్న, ఆటోల ద్వారా ప్రయాణించాలన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై మోకాటి లోతు గొయ్యిలు పడటంతో ద్విచక్ర వాహనచోదకులు ఈ గోతుల్లో పడి కాళ్లు చేతులు విరగకొట్టుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ రోడ్డు మార్గంలోనే పలు పాఠశాలలో కళాశాలలో ఉన్నాయి. ఈ మార్గంలోనే ఆయా కళాశాలలు, పాఠశాలల బస్సులు కూడా ప్రయాణిస్తుంటాయి. ఈ మార్గంలో వాహనాల రద్దీ కూడా అధికంగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామం నుంచి కంచికచర్ల వరకు రూ.18 కోట్ల వ్యయంతో 16. 6 కి. మీ మేర రోడ్డు నిర్మాణం చేపట్టాలని అంచనా వేశారు. ఈ రోడ్డు వేసే సమయంలో గ్రామాల్లో సిసి రోడ్డు వేసే విధంగా, బీటీ రోడ్డు నిర్మించే విధంగా ప్లాన్ రూపొందించారు. కానీ వారి అంచనాలు తప్పి కంచికచర్ల గ్రామ శివారుకు వచ్చేటప్పటికి ఇచ్చిన గ్రాంట్ పూర్తయినది. అక్కడి నుంచి కంచికచర్ల గ్రామం వరకు కిలోమీటర్ మేర సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. దానిని నిర్మించేందుకు కనీసం కోటిన్నర రూపాయల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. కానీ ఆ కొట్టిన్నర రూపాయలను అప్పుటి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ నిధులను తీసుకురాలేకపోయారు. రెండు న్నర ఏళ్ల పాటు ఈ రోడ్డు నిర్మాణ పనులు పెండింగ్లో పడిపోయినాయి. ఈ రోడ్డు విషయమై ఎన్నికల ముందు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఈ కిలోమీటర్ మేర తాత్కాలికంగా బీటీ రోడ్డును లోపభూయిష్టంగా నిర్మించారు. దీంతో ఈ రోడ్డు నిర్మించిన రెండు మూడు నెలలకే ధ్వంసం కావడం ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ ప్రాంత ప్రజలు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే పడుతున్న బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన స్పందించి ఈ ఒక్క కిలోమీర సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజన పథకం ఏలాంటి లోటుపాట్లు చూడాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఏలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా అమలయ్యేలా పర్యవేక్షించాలని విద్యాధికారులను ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీఎం పోషణ్– డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథకం జిల్లా స్థాయి కార్యశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. ఆహార పట్టికలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, విద్యార్థులు ఇష్టంగా తింటున్నారా లేదా అని విచారించి వాటి మార్పునకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి తహేరా సుల్తానా మాట్లాడుతూ జిల్లాలోని 1348 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 87,276 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు జిల్లాలో 96.45% మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన తింటున్నారన్నారాణి కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ నూటికి నూరు శాతం మధ్యాహ్న భోజనం తినేలా వారిని చైతన్య పరచాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనంలో వండుతున్న బియ్యం ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి 8 రకాల పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యం అని ఒక శాతం కెర్నల్స్ అందులో ఉంటాయని ఆ బియ్యం తినడం వలన ఒత్తిడి గాని మధుమేహం గాని నిరాశ గాని నియంత్రించబడతాయన్నారు. ఇంటి నుంచి భోజనం తీసుకొస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ మధ్యాహ్న భోజనం ప్రాముఖ్యతను తెలియజేసి వారిని చైతన్య పరచాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో పాటు మరీ ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం తయారు చేసే వంట ఏజెన్సీలకు కూడా పరిశుభ్రమైన మంచినీటిని అందించాలన్నారు. మంచి నాణ్యత గల బియ్యం అన్ని పాఠశాలలకు సరఫరా అవుతుందా లేదా పర్యవేక్షించాలన్నారు. అంతేకాకుండా క్రమంతప్పకుండా పాఠశాలలు తనిఖీ చేసి లోటుపాట్లను ఎప్పటికప్పుడు సరిచేస్తూ సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి విద్యార్థి మధ్యాహ్న భోజనం తినే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలనే విషయం తప్పనిసరిగా చెప్పాలన్నారు. అలాగే వంట పాత్రలు కూడా వంట వాళ్లు సరిగా శుభ్రం చేస్తున్నారా లేదా ఎప్పటికప్పుడు గమనించి సూచనలు ఇవ్వాలన్నారు. విద్యాంజలి పోర్టల్ లో పూర్వ విద్యార్థుల వివరాలను సోమవారంలోగా పొందుపరచాలని వారి ద్వారా వారానికి లేదా పది రోజులకు ఒకసారి విద్యార్థులకు ప్రేరణ తరగతులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో 100 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా పోషకాలు కలిగిన పెరటి తోటల పెంపకం చేపట్టాలని లక్ష్యం కాగా లక్ష్యాన్ని అధిగమించి 106 పాఠశాలల్లో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. అయితే తోటల పెంపకానికి అవసరమైన పరికరాలను కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించినప్పటికీ ఇంకా కొన్ని పాఠశాలల్లో కొనుగోలు చేయకపోవడం సరైనది కాదని వచ్చే బుధవారంలోగా ఆ పరికరాలు కొనుగోలు చేయాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల ఫోటోలు తీసే బాధ్యత నుండి ప్రధానోపాధ్యాయులను ప్రభుత్వం తప్పించిందని డీఈవో కలెక్టర్కు వివరించారు. అయితే ఆ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించి వారంలో రెండుసార్లు పంపించాల్సి ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు పులిహోర వారంలో రెండు రోజులు ఉంటుందని ఒక రోజు తగ్గించాలని, విద్యార్థులు పులిహోర పూర్తిగా తినలేక పోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రోజు ఉడికించిన కోడిగుడ్డు కాకుండా ఒకరోజు పొరుటుగాను, మరొక రోజు కోడిగుడ్డు బజ్జిగాను తయారు చేస్తే పిల్లలు బాగా తినే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాంబారు, ఆకుకూర కలిపిన అన్నం విద్యార్థులు సరిగా తినడం లేదని తెలుపుతూ అలాకాకుండా విడివిడిగా ఉంటే విద్యార్థులుతినే అవకాశం ఉందని కలెక్టర్ కు వివరించారు. రాగి జావాలో బెల్లం సరిగా లేకపోవడంతో విద్యార్థులు దాన్ని ఇష్టపడటం లేదని దానికి బదులు రాగి లడ్డు గాని, రాగి బిస్కెట్లు గాని సరఫరా చేస్తే బాగుంటుందని కలెక్టర్ కు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆహార పట్టికలో మార్పులు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుటకు దస్త్రం సిద్ధం చేయాలని కలెక్టర్ జిల్లా విద్యాధికారికి సూచించారు. ఈ కార్యశాలలో జిల్లా విద్యాధికారి తహేరా సుల్తానా, ఏడి మనోహర్ నాయక్, ఉపవిద్యాధికారులు శేఖర్ సింగ్, పద్మారాణి పలువురు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## యాక్సిడెంట్లకి నిలయంగా

# వెంకట సాయి ఫుడ్ ప్లాజా

## మామూళ్లు మత్తులో అధికారులు




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట హైవేపై ఉన్న వెంకట సాయి ఫుడ్ ప్లాజా వద్ద ఎప్పుడు రద్దీగా ఉంటుంది. దాని ఎదురుగా ఉన్న డివైడర్ వల్ల విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు తరచుగా ఫుడ్ ప్లాజాకి రావడం వల్ల అనేక యాక్సిడెంట్ జరుగుతున్నాయి. ఈ డివైడర్ వల్ల గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ఇన్ని ప్రమాదాలు జరిగినా డివైడర్ని ఎందుకు మూసి వేయట్లేదు అని స్థానికులు గుసగుసలాడుతున్నారు. గౌరవరం హైవే పై ఇలాగే డివైడర్ వద్ద యాక్సిడెంట్లు అవుతున్నాయని అధికారులు అక్కడ డివైడర్ ని మూసివేశారు. గౌరవరం లో ఏ మాత్రం రద్దీ లేకపోయినా సరే డివైడర్ ని మిసివేసిన అధికారులు జగ్గయ్యపేట హైవే పై ఫుడ్ ప్లాజా దగ్గర ఎప్పుడు రద్దీగా ఉండి యాక్సిడెంట్లు అయ్యి ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదు అని చెప్పి ప్రజలు అనుకుంటున్నారు. ఈ డివైడర్ కి 50 మీటర్ల దూరంలోనే అండర్పాస్ ఉన్నా సరే డివైడర్ ని ముసివేయకపోవడంపై స్థానికులు అధికారులపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులైన పట్టించుకుని ఈ డివైడర్ని మూసివేయాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# గుంటూరు మెడికల్ కళాశాల వైద్యబృందం సహాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాల వారికి గుంటూరు మెడికల్ కళాశాల 1990 బ్యాచ్కు చెందిన వైద్యబృందం సహాయమందించారు. చల్లపల్లి మండలం ఆముదార్లంక, గుంటూరు జిల్లా పెదలంక, జువ్వలపాలెంలో బాధితులకు సుమారు రూ.10 లక్షల వ్యయంతో సరుకులు పంపిణీ చేశారు. ఆముదార్లంక యుపి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య బృందం ప్రతినిధి డాక్టర్ పీతా మల్లిఖార్జునరాజు, డాక్టర్ పుష్పరాజ్, డాక్టర్ యుగంధర్, వైద్యులు పాల్గొన్నారు. సర్పంచ్ నడకుదిటి ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులతో కలిసి బాధితులకు సహాయం అందచేశారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయటం దేవుడిచ్చిన వరమన్నారు. గ్రామం నుంచీ వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్యసహాయం చేస్తామన్నారు. ఆముదార్లంక పాఠశాల హెచ్ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు వరద ఫొటోలు, వీడియోలు పంపించారనీ, వారి సలహామేరకు తమ వైద్యబృందం సహాయం చేసేందుకు వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ కుమార్, వెంకటరమణ, పున్నారావు, సునంద తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాసరావుని ఆదుకున్న ఆర్యవైశ్యులు

**నందిగామ సెప్టెంబరు 17, మేజర్ న్యూస్ :** వరదలలో తీవ్రంగా నష్టపోయిన ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రీ గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పసుమర్తి సాయి శ్రీనివాసరావుకు నందిగామ ఆర్యవైశ్యులు 30000 రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. సోమవారం రాత్రి స్థానిక వాసవి మార్కెట్ ఆధ్వర్యంలో జరుగుతున్న 42వ గణేష్ నవరాత్రులు ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు వెంకటరాజరావు,, మండల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏచూరి రాము, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు చవట నాగేశ్వరరావు తదితర ఆర్యవైశ్యులు విరాళాలు సేకరించి తుఫానులో తీవ్రంగా నష్టపోయిన ప్రత్యేక అవసరాలు కలిగిన(వికలాంగుడు) శ్రీనివాసరావుకు చెక్కును అందజేశారు.తన మూడు చక్రాల సైకిల్ కూడా తుఫానులో గల్లంతయినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాగల చినసత్యం బాబు, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో సీపీఎం జిల్లా మహాసభ



**చల్లపల్లి,మేజర్ న్యూస్:** సీపీఎం జిల్లా మహాసభను డిసెంబరు ఒకటి, రెండు, మూడు తేదీల్లో చల్లపల్లిలో నిర్వహించనున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక గుంటూరు బాపనయ్య భవన్లో మంగళవారం కృష్ణాజిల్లా కమిటీ, మండల కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, సెప్టెంబరు నుండీ డిసెంబరు వరకు దేశవ్యాప్తంగా స్థానిక శాఖలు, మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు జరిపించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ నిర్ణయాలను జిల్లాలో అన్ని మండలాల్లో అమలుచేయాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లాకుల లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. తొలుతగా జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వ్యాయామ ఉపాధ్యాయులచే
## నిత్యావసరాలు వస్తువుల పంపిణీ



**నూజివీడు, మేజర్ న్యూస్:** వరద బాధితుల సహాయార్థం నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. నూజివీడు యస్ఆర్ఆర్ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని హేమలత మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమం చేపట్టిన వ్యాయామ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర మాట్లాడుతూ వరదల వలన నిరాశయులుగా మారిన కుటుంబాలను చూసి చలించిన నియోజకవర్గంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరం కలసి మా వంతుగా ఎన్టీఆర్ కాలనీలో వరదబాధిలైన 20 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మంచినూనె, పంచధార, కందిపప్పు, ఉల్లిపాయలు, 30 కోడిగుడ్లు చొప్పున అందించడం జరిగినదని తెలిపారు. విపత్తులు వచ్చినప్పుడు మానవతా దృక్పధంతో వ్యాయామ ఉపాధ్యాయులు చేసిన సహాయమునకు గ్రామస్తులు, రాజకీయ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధాని ఆవాస్ యోజన 2.0 ఆపరేషన్ గైడెన్స్ విడుదల



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, నూతన భవనంలో సమావేశపు హాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ఆపరేషన్ గైడ్ లైన్స్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్య యోజన పథకం ద్వారా అర్బన్ లో నివసిస్తున్న ప్రజలందరికీ పక్కా ఇల్లును కల్పించే దిశగా ఒక కోటి ఇళ్ళను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సో విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ మహేష్, ఏపీ టీఐడీసీఓ యస్ ఈ భూక్యా చిన్నోడు, బుల్లా విజయకుమార్, వీరమాచినేని లలిత, దేవినేని అపర్ణ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులు పాల్గొన్నారు.





## పీసీఓఎస్ నిర్వహణకు సహజసిద్ధ చిట్కాలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళల్లో పీసీఓఎస్ లక్షణాలను నిర్వహించడంలో సహాయపడటానికి, అనుభవజ్ఞులైన పోషకాహార నిపుణులు, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, అవసరమైన పోషకాలను అందించే బాదం, ఆకుకూరలు, పప్పులు, తృణధాన్యాల వంటి సహజ ఆహారాలను చేర్చడం, మొత్తం శరీర పనితీరు, శ్రేయస్సును మెరుగుపరిచే సమతుల్య, పరిశుభ్రమైన ఆహారాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ఆచరణాత్మక సలహాలను పంచుకున్నారు. 'తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్స్‌పై దృష్టి పెట్టండి. పిసిఓఎస్‌ను నిర్వహించడానికి పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, గింజలు, బాదం వంటి గింజలు వంటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలను ఎంచుకోవడం చాలా అవసరం. కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్స్ యొక్క బ్లడ్ షుగర్ ప్రభావాన్ని తగ్గించడంలో బాదం, కీలక పాత్ర పోషిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చడం వల్ల బ్లడ్ షుగర్‌ను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది. ఎల్డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇవన్నీ పీసీఓఎస్ లక్షణాలను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి' అని సూచించారు.

## చైతన్య విద్యాసంస్థలు వరద బాధితుల సహాయ నిధి



**నందిగామ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చైతన్య విద్యా సంస్థల (చైతన్య జూనియర్, డిగ్రీ కాలేజ్, సరస్వతి (చైతన్య ఏసీ క్యాంపస్) జూనియర్ కాలేజ్, ఏకత్వ సీబీఎస్ఈ స్కూల్, కంచికచర్ల) మేనేజ్ మెంట్, అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల సంభవించిన జల ప్రళయం నిరాశ్రయులైన వరద బాధితుల సహాయార్థం ఐదు లక్షల రూపాయలు చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ఎఫ్ కోసం విరాళంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి అమరావతిలోని వారి నివాసంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల చైర్మన్ అమరనేని రమేష్ బాబు,అమరనేని జ్యోతి, చైతన్య ఏసీ క్యాంపస్ ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్, శాంతి ప్రత్యుష, ఏకత్వ సీబీఎస్ఈస్కూల్ డైరెక్టర్ అమరనేని మనోజ్, సింధూర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గన్నవరం డిపోలో స్వచ్ఛతే సేవ పక్షోత్సవాలు ప్రారంభం



**గన్నవరం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** గన్నవరం ఆర్టీసీ డిపోలో మంగళవారం నుంచి అక్టోబర్ 1 వ తేదీ వరకు స్వచ్ఛ తే సేవ పక్షోత్సవాలు కృష్ణా జిల్లా మేనేజర్ ఏ వాణిశ్రీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత" అనే నినాదంతో ఈ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ వారు పనిచేసే ప్రదేశాన్ని శుభ్రముగా ఉంచుకోవాలని, పరిశుభ్రతలోనే దైవత్వాన్ని చూడాలని, అందుకోసం ప్రతి ఒక్కరు వారంలో రెండు గంటలు, అనగా సంవత్సరం లో 100 గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం శ్రమదానం చేసి అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసినారు. హాజరైన అందరితో స్వచ్ఛత సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి. శివాజీ, సూపర్వైజర్లు మధు, రజినీకాంత్, సురేష్, యూనియన్ నాయకులు నాగిరెడ్డి, కోటేశ్వర రావు, సంజీవ రావు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చల్లపల్లిలో "స్వచ్ఛతాహి సేవ"ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్







**చల్లపల్లి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** చల్లపల్లి జడ్పీ హై స్కూల్ వద్దనుండి సెంటర్ వరకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీకి కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. నేటి బాలలే రేపటి పౌరులు, పరిశుభ్రత, ఆరోగ్యంపై బాల్యం నుండి అవగాహన కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు సూచించారు. నేటి నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న "స్వచ్ఛ తాహి సేవ పక్షోత్సవాలు" సందర్భంగా జిల్లా కలెక్టర్ అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ద ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంగళవారం చల్లపల్లిలో జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద మొక్కలు నాటారు. పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు, చెట్లను పెంచు- ఆరోగ్యాన్ని పంచు, చెత్త నుండి సంపద- చేద్దాం రండి ముందర, పర్యావరణాన్ని పరిరక్షించండి- భావితరాలను కాపాడండి, సాగునీటి వనరుల శుభ్రత- మన ఆరోగ్యానికి ఎంతో భద్రత, ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేస్తూ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం చల్లపల్లి సెంటర్లో మానవహారంగా ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ విద్యార్థులచే, అధికారులు, సిబ్బందిచేత "..నేను పరిశుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని శపథం చేస్తున్నాను.." అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల అవగాహన, తగిన ప్రచారం కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా నేటి నుండి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువగా చెత్త పోగయ్యే ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) గుర్తించి వాటిని తొలగించి శుభ్రం చేయడం, తద్వారా చెత్త శాతం తగ్గించేందుకు, పరిసరాల పరిశుభ్రత పర్యావరణం కాపాడేందుకు పలు కార్యక్రమాలతో పాటు, పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ఒక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.



స్వచ్ఛందంగా చల్లపల్లిని స్వచ్ఛ సుందరంగా తీర్చిదిద్దిన కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ, స్వచ్ఛ సుందర చల్లపల్లి స్ఫూర్తిగా జిల్లాలో అన్ని గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ జయంతి రోజున గాంధీ ధరించిన కళ్ళజోడు గుర్తుగా స్వచ్ఛభారత్ దేశంలో తొలుత ప్రారంభించారన్నారు. దీనిని స్ఫూర్తిగా స్వచ్ఛంధ్రప్రదేశ్ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా ఈ రోజు నుండి స్వచ్ఛతాహి సేవ జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తిగా చల్లపల్లి స్వచ్ఛ సైనికులు నిరంతరం శ్రమచేసి స్వచ్ఛ సుందర చల్లపల్లికి దేశంలోనే ప్రత్యేక స్థానం లభించేలా కృషి చేశారని, ఈ కారణంతో చల్లపల్లికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. చెట్లను నరికితే అనర్థమే, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆ ప్రభావం మనం ఎదుర్కొంటున్నామన్నారు. వాల్టా చట్టం సరిగా అమలు చేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ విషయాలన్నింటిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చల్లపల్లి ఆదర్శంగా అవనిగడ్డ నియోజకవర్గంలో అన్ని అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగేశ్వర నాయక్, జెడ్పిసిఈఓ ఆనందకుమార్, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు,జడ్పిటిసి రాజులపాటి కళ్యాణి, చల్లపల్లి సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో సిహెచ్ చినరాట్నాలు, తాసిల్దారు వనజాక్షి, పంచాయితీ కార్యదర్శి పేర్ని మాధవేంద్ర రావు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ చల్లపల్లికి రైతు విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం ద్వారా గ్రామాన్ని సుందర వనంగా తీర్చిదిద్దుతున్న మన కోసం మనం ట్రస్ట్‌కు మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామానికి చెందిన గొర్రెపాటి పార్థసారథి తన 85వ పుట్టినరోజు సందర్భంగా రూ.8500 విరాళన్ని మన కోసం మనం మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టీ, స్వచ్ఛ సైనికులు రైతు సామాజిక బాధ్యతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం





**నందిగామ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు సమాచారం మేరకు అశోక్ లేలాండ్ ఏపీ 39 టీవీ 0483 గల్లా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అడ్డుకున్న పోలీసువారు దీని వివరాలు డ్రైవర్ని అడగగా ఈ లోడ్ చందర్లపాడు గ్రామానికి చెందిన మాదిరాజు నరసింహారావు ది అని అన్నగా ఆ వాహనాన్ని నందిగామ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అనంతరం పౌర సరఫరా అధికారులకు సమాచారం అందించారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అమ్మకాలను, వాడకాన్న సమర్ధవంతంగా నిషేధించాలని స్వచ్ఛ చల్లపల్లి రథసారధి డాక్టర్ డిఆర్కె.ప్రసాద్ జిల్లా కలెక్టర్ను విజ్ఞప్తి చేశారు. మంగళవారం చల్లపల్లి వచ్చిన కలెక్టర్ను డీఆర్కే కలిసి వినతిపత్రం అందించారు. ఒక్కసారికి మాత్రమే పనికివచ్చే ఫ్లెక్సీలను నిషేధించాలనీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్లెక్సీ బ్యానర్లు వాడరాదన్నారు. చల్లపల్లిలో ఇప్పటివరకూ 28వేల మొక్కలు నాటామనీ, అనధికారికంగా కొందరు మొక్కలు నరుకుతున్నారని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలనీ, అవసరమైతే జరిమానాలు విధించాలన్నారు. రోడ్డు మార్జిన్ నుండీ డ్రైనేజీ వరకు మెరకలు చేయటాన్ని అడ్డుకోవాలన్నారు. డ్రైన్పైన, డ్రైన్ ముందు ఉన్న ఆక్రమణలుతొలగించాలన్నారు. ప్రతి ఇంటి నుంచీ ప్రతి రోజూ చెత్తను సేకరించే విధానాన్ని ఖచ్చితంగా అమలుపరచాలనీ, రోడ్లపై చెత్తవేసే వారికి జరిమానా విధించాలని సూచించారు. విద్యుత్ శాఖ వారు నరికిన చెట్ల కొమ్మలు రోడ్లపక్కన నెలలతరబడి అలాగే ఉంచుతున్నారని తెలిపారు. ఈ పనులను సమర్ధవంతంగా అమలుపరిచేలా పంచాయతీకి తగు ఆదేశాలివ్వాలని కోరారు. స్పందించన కలెక్టర్ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులతో మాట్లాడుతూ, గ్రామపంచాయతీ అధికారాలు ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యుత్శాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి నరికిన చెట్ల కొమ్మలను వెంటనే తొలగించేలా చూడాలని ఆదేశించారు. డ్రైనేజీల్లో సిల్టు తీసేందుకు వెక్టార్ యంత్రం అవసరం కావాలని కోరగా, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ అధికారులతో మాట్లాడారు.



## ప్రతి ఒక్క విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి ఒక్క విద్యార్థి నులిపురుగులు నివారించే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని చిలకలపూడి పాండురంగ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆల్బెండజోల్ మాత్రల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కడుపులో ఉన్న నులి పురుగులు ఆల్బెండజోల్ మాత్రం మింగడం వలన బయటకు తొలగిపోతాయని, దాంతో మనం తీసుకునే ఆహారము గాని పోషకాలు గాని శరీరానికి వంటపట్టుతాయని ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటామని వివరించడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపవిద్యాధికారి శేఖర్ సింగ్, ఎం ఈ ఓ గురు ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఇల్లు మన బాధ్యత




## మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట పట్టణం,ఉక్కు కళా వేదిక లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మనకు చిన్నప్పటి నుంచి మన పెద్ద వారు చెప్పున్నట్లు గా ఉంటాడటానికి ఇల్లు, తినడానికి ఆహారం, కట్టుకోడానికి బట్టలు అందించడం మన ప్రభుత్వ బాధ్యత అని, ఇంకా కొన్ని లక్షల మంది ప్రజల కుటుంబాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని వారందరికీ ఇల్లు అందించాలనే ఉద్దేశమే ఈ ప్రధాన మంత్రి ఆవాస యోజన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. సచివాలయం సిబ్బంది అందరూ ఎవరైతే పేద ప్రజలు ఇల్లు లేక ఇంకా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇల్లు మంజూరు చేయించాలని రానున్న రెండు సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మంది పేద ప్రజలకు ఇల్లు ఇవ్వడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామ్యం అవ్వడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుసాల పుల్లారావు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, కర్లపాటి జోజి, గింజుపల్లి వెంకట రావు, సీనియర్ నాయకులు మైనేని రాధ,మున్సిపల్ కమిషనర్ రామ్మోహన రావు,అధికారులు, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సారం మంగళవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ పాల్గొని ప్రజల వద్ద నుంచి వారు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివస్తున్న జనం తమ సమస్యలను ఏ కరువు పెడుతున్నారు. కేవలం వినతి పత్రాలు తీసుకోవడంతోనే తమ బాధ్యత తీరినట్లుగా భావించకుండా సంబంధిత అర్జీలను ఆయా శాఖలకు పంపి వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివస్తున్నారన్నారు.

## మండల పాస్టర్ ఫెలోషిప్ సమావేశం



**నందిగామ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్:** వీరులపాడు మండలం పాస్టర్స్ ఫెలోషిప్ తాటిగుమ్మి గ్రామంలో సీయోను ప్రార్ధన మందిరములో పాస్టర్ రాజేంద్ర చర్చిలో నిర్వహించారు.ఈ సభలో పాస్టర్ ఇమ్మానియేల్ దేవుని వాక్యం ద్వారా బలపరిచారు. మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బివిస్ పాల్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రాల్లో వరదలతో అనేకమంది నిరాశ్రయులైన వారికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే ఈ మండలం వరదబాధితులుకి అనేక మంది పాస్టర్స్ అందించిన సహకారాన్ని బట్టి కృతజ్ఞతలు తెలియపరిచారు. మండలం పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రెటరీ సంసోను మాట్లాడుతూ క్రైస్తవులు ఒకే ఆలోచన ఒకే మనసు కలిగి అనేక మందికి మన మేలు చేసే వారంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాస్టర్స్ అందరూ రాష్ట్ర దేశ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ సీయోను కుమార్, సామ్యెల్ రాజు, ట్రెజరరు స్వామి దాసు, అడ్వైజర్ సమూయేలు, ఏసుదాసు తదితర పాస్టర్స్ పాలు పొంది దేవుని మహిమ పరిచారు.

### శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ ఆధ్వర్యంలో

# వరద బాధితులకు సీఎం సహాయ నిధికి 25000 అందజేత



**వత్సవాయి సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామం లో ఉన్న శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ విద్యార్థులందరు వరద బాధితులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో భిక్షటన చేసి వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించడం జరిగింది. విద్యార్థులు ఈ డబ్బులను ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25,000లు అందించాలని స్కూల్ కరస్పాండెంట్ ని కొరారు. ఈ సందర్బంగా స్కూల్ కరెస్పాండెంట్ కె ఆర్ భరద్వాజ్,ప్రిన్సిపాల్ సవిత భరద్వాజ్ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్బంగా భరద్వాజ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే ఆలోచన విద్యార్థుల దశలోనే అలవర్చుకోవటం శుభపరిణామం అన్నారు. వరదలు మన జిల్లాను అతలకుతలం చేసాయి అని అన్నారు. అనంతరం ప్రైవేట్ స్కూల్స్ ఏపీపీఎస్ఏ డెమొక్రటిక్ రాష్ట్ర చైర్మన్ గొల్లపూడి మోహన్ రావుకి చెక్ ద్వారా మంగళవారం స్కూల్ కరస్పాండెంట్ కొమరగిరి భరద్వాజ్, ప్రిన్సిపాల్ సవిత, అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాలేషా, కార్యవర్గ సభ్యులు ఏసుబాబు యాదవ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్ల మీదకు విస్తరించిన చెట్లు కొమ్మలను కటింగ్ చెపించిన గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జంగిల్ కటింగ్లో భాగంగా రోడ్డు మీదకు వచ్చిన చెట్ల కొమ్మలను, నడక దారిలో పెరుగుతున్న పిచ్చి మొక్కలను కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపైకి వచ్చే చెట్ల కొమ్మలను నరకక పోవటం వల్ల వాహనదారులకు ఇబ్బంది కలగాటమేగాక ఒక్కోసారి రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా నడక దారి లో పిచ్చి మొక్కల వలన పురుగులు, విష సర్పల వల్ల చుట్టు పక్కల ఇళ్లల్లో నివసించే వారికి, అదే విధంగా నడుచుకుంటూ వెళ్లే వారికీ ఆ విష సర్పల వల్ల ప్రాణాపాయం ఉంటుందనే ఉద్దేశ్యంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చీటికినేటి అయ్యప్ప, పీత రాము, దివి మహేష్, బోలిశెట్టి నాని,గోపు వెంకట రమణ,వంకా కాశి, బొమ్మిడిఏడుకొండలు,మోపిదేవి కృష్ణా,గోపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్త దానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత మాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడీ హార్దిక జన్మదిన సందర్భంగా మచిలీపట్నం మెహర్ బాబా ఆడిటోరియం బీజేవైఎం కృష్ణా జిల్లా అధ్యక్షులు నాగలింగం అయోధ్య రామచంద్రరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కృష్ణాజిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు. బీజేపీ కృష్ణా జిల్లా ఇన్చార్జి కపర్తి, బీజేపీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు పుప్పాల రాము, మురళి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు, ఇస్తానమోత్స రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రాధ, యువమోర్చా ప్రధాన కార్యదర్శులు వాసు పత్తిపాటి వెంకటరమణ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు కొత్త కిరణ్ యువమోర్చా జిల్లా సెక్రెటరీ వీరమల్లు బీజేపీ నాయకులు గాయత్రి, తోట రంగనాథ్, చలమచర్ల పద్మరాజు,మోడీ అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదిన సందర్భంగా జగ్గయ్యపేట న్యాయవాదుల సంబరాలు



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్:** నరేంద్ర దామోదర్ దాస్ మోదీ 74వ జన్మదిన సందర్భంగా... జగ్గయ్యపేట కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది విశ్వ గురు స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సత్య శ్రీనివాసరావు, గుంటక లక్ష్మీ నారాయణ, అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్, శ్రీనివాసగౌడ్, కృష్ణం రాజు, బూడిద నరసింహ రావు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతతోనే ఆరోగ్యం





(మొదటిపేజీ తరువాయి)

ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభ సంకల్పంతో మొదలైన స్వచ్ఛ భారత్, ఇప్పుడు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా ఎంతో అందంగా పరిశుభ్రంగా మారిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రత పట్ల సంకల్పాన్ని మేలుకొలిపారన్నారు. ప్రతిరోజు మన ఇంటిని మన పరిసరాలని ఎంత అయితే పరిశుభ్రంగా ఉంచుకుంటామో అంతకం టే ఎక్కువ పరిశుభ్రంగా మన విజయవాడని ఉం చాలని అన్నారు. మొక్కలని నాటడం ఒక అలవా టుగా చేసుకోవాలని అవి మనిషికి ప్రాణవాయు వునిస్తుందని మనిషి వదిలే కార్బన్డయాక్సైడ్ ను మొక్కలు పీల్చి మనిషికి ఉపయోగపడే ఆక్సిజన్ ఇస్తాయి కాబట్టి మొక్కలను ప్రతి ఇంట్లో, వీధిలో, స్కూల్లో నాటుతూ, పర్యావరణాన్ని పరిరక్షించాల న్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా మెలగాలని, పరిశుభ్రత పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు రెండు సంవత్సరాల క్రితం తను అమెరికాలో చదువుకుంటున్నప్పుడు బోస్టన్‌లో చార్లెస్ రివర్ దగ్గర జరిగిన ఒక అనుభవాన్ని పంచుకున్నారు. చార్లెస్ నది ఒడ్డున ఒక మహిళ పెంపుడు కుక్కని తీసుకు వచ్చినప్పుడు అనుకోని పరిస్థితిలో అది మలవిసర్జన చేస్తే ఆ మహిళ అక్కడే వదిలేయకుం డా దాన్ని పరిశుభ్రపరచందన అనుభవాన్ని పం చుకున్నారు. ఆ తరహాలోనే ప్రతి ఒక్కరూ తనం తటతానే పరిశుభ్రత పట్ల దృఢ సంకల్పంతో ఉం డాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వభావంలో స్వచ్ఛత, సంస్కారంలో స్వచ్ఛత ఉండాలని కొనియాడారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ 2014న మహాత్మా గాంధీ శుభసంకల్పంతో స్వచ్ఛభారత్ మిషన్ గా మొదలుపెట్టిన స్వచ్ఛభారత్ను 2024 గాను నేటికీ పది సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో విజయవాడ నగరపాలక సంస్థ ఈ పది సంవత్సరాల ప్రయాణంలో 3, 5, 6వ స్థానాలు స్వచ్ఛభారత్ లో కైవసం చేస్తుందని దీనికి ముఖ్య కారణం ప్రజలందరి సహకారమేనని అన్నారు. విజయ వాడ నగరాన్ని మరింత అందంగా ఉంచేందుకు, అధిక శాతం మొక్కలను నాటటమే కాకుండా వ్యర్థాలను పరిశుభ్రపరిచేందుకు వాహనాలను పెంచారని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించే దిశగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛతను పాటించాలి అన్నారు. ఇల్లు, పరిసరరాలతో పాటు తన నివసిస్తున్న ప్రాంతంలో కూడా పరిశుభ్రతను పాటించాలన్నారు. స్వచ్ఛత హి సేవ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2,2024 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా పెట్టడమే కాకుండా స్వచ్ఛ భారత్‌లో ప్రథమ స్థానంలో ఉంచాలని, అది కేవలం ప్రజల దృఢ సంకల్పంతోనే సుసాధ్యమని అన్నారు. తదుపరి ముఖ్య అతిథులు, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛత హి సేవలో పాల్గొన డానికి వచ్చిన ప్రతి ఒక్క రూ తమ పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుతామని స్వచ్ఛత ప్రతిజ్ఞ తీసుకు న్నారు. ముఖ్య అతిథులు అందరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. తదుపరి స్వచ్ఛత హి సేవ అంటూ చీపుర్లు పట్టుకొని పరిసరాలను పరిశుభ్రపరిచారు. పరిశుభ్రత మీద ప్రజలకు అవగాహన కల్పించే ర్యాలీకు ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. స్వచ్ఛత ఈ సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించడమే కాకుండా 58,59, 60 వ డివిజన్లో పరిసరాలన్నీ పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమం లో విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీస ర్లు, జోనల్ కమిషనర్లు, ఎస్ ఆర్ కే ఇంజనీరింగ్ విద్యార్థులు, ఆంధ్ర లయోలా కాలేజ్ విద్యార్థులు, ఎంకే బ్రేక్ స్కూల్ విద్యార్థులు, డాక్టర్ జె డి ఎం ఎం సి హై స్కూల్ విద్యార్థులు, ఎస్ పి ఎస్ ఎం సి స్కూల్ విద్యార్థులు, వివేకానంద సెంటినరీ హై స్కూల్, పోలీస్ బృందం, సివిఆర్ లయన్స్ క్లబ్, డి బి ఆర్ సి ఎన్జీవో, అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్, తదితరులు పాల్గొన్నారు.





















# శానిటేషన్ వర్కర్స్ అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామాల్లో శానిటే షన్ వర్కర్స్ అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో పంచాయ తీరాజ్, వైద్య, మెప్మా తదితర శాఖల అధికారులతో సమా వేశం నిర్వహించి ఈరోజు నుండి జిల్లాలో ప్రారం భమైన స్వచ్ఛతాహిసేవ క్రింద చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో సఫాయి మిత్ర సురక్ష శివిర్ అంశం క్రింద గ్రామాల్లో శానిటేషన్ సిబ్బంది అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి గూగుల్ ఫారంలో డేటా సేకరించాలన్నారు. తొలుత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయి లో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి గ్రామంలో శానిటే షన్ వర్కర్స్ అందరికీ సాధారణ వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించాలని, వైద్య పరీక్షల రిపో ర్టులను బట్టి మరుసటి రోజు అందరికీ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహింప చేయాలన్నారు. టెస్ట్ రిపోర్టులలో మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ, తదితర ప్రభుత్వపరమైన కేంద్ర రాష్ట్ర పథకాల క్రింద మెరుగైన చికిత్స అందించుటకు, ఆరోగ్యపరమైన ప్రయోజ నాలు కల్పించదా నికి కృషి చేయాలన్నారు. శానిటేషన్ వర్కర్స్‌కు ప్రాథమిక వైద్యం (ఫస్ట్ ఎయిడ్) పట్ల అవగాహన కల్పించాలన్నారు. శానిటేషన్ సిబ్బంది లో గ్యాస్ కనెక్షన్ లేనివారు, తాగునీటి కుళాయి లేని వారు, ఇల్లు లేని వారి జాబితాలు తయారుచేసి, ప్రభుత్వప రంగా వివిధ పథకాల క్రింద వారికి లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవా లన్నారు. చెత్త నుంచి సంపద" అంశంలో జిల్లా లో మున్సిపాలిటీలలో ఈ- వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహించి ఇంటింటి నుంచి, అదేవిధంగా వివిధ శాఖల కార్యాలయాల నుంచి కూడా ఈ వేస్ట్ సేకరించాల ని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది అందరికీ పోస్టల్ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రమాద, సాధారణ భీమా పథకాల క్రింద భీమా చేయించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. మచిలీపట్నంలో సైక్లోథాన్ (స్వచ్ఛ పరుగు) నిర్వ హించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సి.హెచ్.సి వైద్యులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని వర్చువల్ గా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేశ్వర నాయక్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జె గీతాబాయి, జెడ్పి సిఈఓ ఆనంద్ కుమార్, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఎల్డిఎం జయవర్ధన్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, మెప్మా పీడీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## వ్యాయామ ఉపాధ్యాయులచే నిత్యావసరాలు వస్తువుల పంపిణీ



**నూజివీడు, మేజర్ న్యూస్:** వరద భాధితుల సహాయార్థం నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. నూజివీడు యస్ఆర్ఆర్ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని హేమలత మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమం చేపట్టిన వ్యాయామ ఉపాధ్యాయునీ ఉపాధ్యా యులను అభినందించారు. వ్యాయామ ఉపాద్యాయులు రవీంద్ర మాట్లాడుతూ వరదల వలన నిరాశయులుగా మారిన కుటుంబాలను చూసి చలించిన నియోజకవర్గంలోని వ్యాయామ ఉపాద్యాయులందరం కలసి మా వంతుగా ఎన్టీఆర్ కాలనీలో వరదబాధిలైన 20 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మంచినూనె, పంచధార, కందిపప్పు, ఉల్లిపాయలు, 30 కోడిగుడ్లు చొప్పున అందించడం జరిగినదని తెలిపారు. విపత్తులు వచ్చినప్పుడు మానవతా దృక్పధంతో వ్యాయామ ఉపాధ్యాయులు చేసిన సహాయమునకు గ్రామస్తులు, రాజకీయ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని డిప్యూటి పోలీస్ కమీషనర్లు, అన్ని డివిజన్ల అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు, ఇనస్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓ.లతో పోలీ స్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మంగళవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించి మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాలపడే వారిపైన కఠిన చర్యలు, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా అరికట్టడం, దొంగతనం, కొట్లాట కేసులు, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, చెడు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అల వాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొద లగు అంశాలపై, సి.సి.టి.ఎన్.ఎస్.,పై కులంకుషంగా చర్చించి అధికారు లకు తగు సూచనలు, సలహాలను అందించినారు. అనంతరం 15 రోజులలో జరుగబోవు దసరా మహోత్సవాలలో ధర్శానని కి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ నగరంలో క్రమం తప్పకుండా ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ఫుట్ పెట్రోల్లింగ్/ విసిబుల్ పోలిసింగ్, ఈ పహారా నిర్వహించి బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, అను మానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని, ముఖ్యంగా నిర్మానుష్య ప్రదే శాలలో (చీకటి ప్రదేశాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగు ప్రదేశాలలో) లా & ఆర్డర్, టాస్క్ ఫోర్సు, స్పెషల్ బ్రాంచ్, ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది కో ఆర్డి నేషన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, వాటిని కోర్ట్‌లో చార్జ్ షీట్ ఫైల్ చేసి, సి.సి.నెంబర్లు వచ్చేవిధంగా చూడాలి అని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులు, విశేషాలు వంటి వాటిని పైఅధికారులు దృష్టికి చేరే విదంగా, ఫిర్యాదికి చట్టబద్ధంగా త్వరితగతిన న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. బ్లేడ్ బ్యాచ్, రౌడీ, కే.డి, సస్పెక్ట్, గంజాయి సేవించే వ్యక్తుల మధ్య గాని గ్రూప్ ల మధ్య గాని అంతర్గత విభేదాలు ఉన్నాయా అన్న విషయం గమనించి. వారికి కౌన్సిలింగ్ చెయ్యాలని చెప్పినారు. మహిళా సంబంధిత కేసులలో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటు సారా తయారి, అక్రమ మద్యం, గంజాయి మొదలైన అక్రమ రవాణాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.ఈ.బి. అధికారులకు ఆదేశాలు జారి చేసారు. దిశా వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాలలో గస్తి ఎక్కువగా తిరిగేవిధంగా చూడాలని ఆదేశాలు జారి చేసారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్న పిల్లలకు సంబందించి నమోదైన కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు కఠిన శిక్షలు పడేలా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ విధినిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎటువంటి తావివ్వద్దని అలాంటి వాటిల్లో ఇన్వాల్వ్ అయిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ పహారా, యాంటి నార్కోటిక్ బీట్స్, ఎస్.బి.బీట్స్, ట్రాఫిక్ బీట్స్, ఈవ్ టీజింగ్ బీట్స్, లతోపాటు బ్లాక్ స్పాట్స్ ల వద్ద తప్పనిసరిగా బీట్ సిస్టం డెవలప్ చేయాలని తెలియజేసారు. ఈ సమావేశంలో డి.సి.పి.లు గౌతమీ షాలి ఐ.పి.యస్., కె.ఎం.మహేశ్వర రాజు ఐ.పి.ఎస్., కృష్ణమూర్తి నాయుడు, అడిషినల్ డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

## గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారు




**విజయవాడ మేజర్ న్యూస్:** గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57 శాతం మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియాను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది. రైతుల్లో 71 శాతం మంది గత సంవత్సరం రెండు సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు.

## వరద బాధిత జర్నలిస్టులకు చేయూత



**గన్నవరం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** బుడమేరు వరదల్లో సర్వసం కోల్పోయిన విలేకరులు పులి శ్రీనివాసరావు, సుంకర నివాస్, బుఖ్య రాజకుమార్లకు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా ఏపీ యుడబ్లుయుజే ఆధ్వర్యంలో సాయం అందచేశారు. మంగళవారం సాయంత్రం గన్నవరం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పుణ్యాచారిటీస్ చైర్మన్ జాస్తి పణి భూషణ్ కుమార్ సహకారంతో రూ.5వేలు, కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు బాధిత జర్నలిస్ట్ లు ముగ్గురి కి అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దాతలు ముందుకు వచ్చి బాధితులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి మున్నంగి నిరీక్షణరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ధనియాల అప్పారావు, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు కలపాల కరుణాకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోవాడ సునీల్ కుమార్,అక్కినేని పణింద్ర, భూక్య హరికృష్ణ, భూక్య రాజగోపాల్, దావులూరి దయాకర్, ముళ్ళపాటి చంద్ర కిరణ్, రేమల్లె రాజేష్, చాగంటి పాటి వెంకటేశ్వరరావు కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ విలేకరులు పాల్గొన్నారు.

## మీర్జాపురంలో "స్వచ్ఛతాహి సేవ"



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో "స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు" కార్యక్రమం నిర్వహించినట్లు పంచాయతీ సెక్రెటరీ శోభన్ బాబు తెలిపారు. చెత్త నుండి సంపద- చేద్దాం రండి ముందర, పర్యావరణాన్ని పరిరక్షించండి- భావితరాలను కాపాడండి, సాగు నీటి వనరుల శుభ్రత- మన ఆరోగ్యానికి ఎంతో భద్రత, ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులు, సిబ్బందిచేత "నేను పరిశుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని శపథం చేస్తున్నాను.." అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు గోళ్ళ చిన్ని, దండుబోయిన రవి, అంగన్వాడి, ఏఎన్ఎం, ఆశా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణకే స్వచ్ఛత హి

## డీఎల్ పీఓ సంపత్ కుమారి



**పామర్రు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం "స్వచ్ఛత హి" అనే కార్యక్రమాన్ని రూపొందించినట్లు గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి సంపత్ కుమారి పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం చోరగుడి గ్రామంలో స్వచ్ఛత హి కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావలసిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు నిర్వహించడంతోపాటు మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా పరిశుభ్రమైన గాలి ప్రజలు పీల్చుకునే విధంగా ఉండాలని అన్నారు. ప్రతి




రోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ ఇళ్లకు వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా గ్రామపంచాయతీ కార్యాలయం అందించిన డస్ట్ బిన్ ల ద్వారా వారికి అందించాలని కోరారు. ఈ వేరు చేసిన చెత్త ద్వారా ఎరువులను ఉత్పత్తి చేసి మొక్కలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని తమ సేవలను అందించాలని ఆమె కోరారు. పాఠశాలల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పరిశుభ్రత, పచ్చదనంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటేందుకు స్వచ్ఛందంగా రూ.50వేలు విరాళం అందించిన నాగమల్లేశ్వరరావు – ఉమా మహేశ్వరి దంపతులను ఆమె అభినందించారు. అలాగే దాత ఉమామహేశ్వరిని ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ తరపున ఘనంగా సత్కరించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో అధికారులు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి వారికి పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి



గ్రామం లోని ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీధులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి విఠల్ పాల్, ఈఓఆర్డి కొండేటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మోటూరు వెంకటసుబ్బయ్య, లింగమనేని బాబురావు, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర రావు లతోపాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# 30న మినీ బ్యూటీ ఎక్స్ పో



**హాజరుకానున్న అంతర్జాతీయ హెయిర్ కట్స్, బాలీవుడ్ మేకప్ ఆర్టిస్టులు**

**ఎస్ బి ఎం ఎస్ అకాడమీ, సైమా బ్యూటీ ఎక్స్ పో సంయుక్తంగా నిర్వహించనున్న సైమా బ్యూటీ ఎక్స్ పో ప్రతినిధి రాఘవీరెడ్డి**

**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఈనెల 30వ తేదీన మినీ బ్యూటీ ఎక్స్ ఫో నిర్వహించనున్నట్లు ఎస్బిఎంఎస్ అకాడమీ, సైమా ప్రతినిధి రాఘవీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ బ్యూటీ ఎక్స్ పోని ఎస్బిఎంఎస్ అకాడమీ, సైమా బ్యూటీ ఎక్స్ పో సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎక్స్పోలో బాలీవుడ్ సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్టులు జావిద్ హబీబ్, డాక్టర్ ఆమోద్ దోషి పాల్గొంటున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6:30 వరకు కొనసాగే ఎక్స్పోలో ప్రత్యేకంగా బాలీవుడ్ సెలబ్రిటీ హెయిర్ కట్స్ సెమినార్స్, ప్రాస్థటిక్,ఎస్ ఎఫ్ ఎక్స్, లోకల్ సెలబ్రిటీస్ మేకప్ సెమినార్స్ ఉంటాయన్నారు. సైమా (సౌత్ ఇండియా మేక్ ఓవర్ అవార్డ్స్ ) (గురూజీ, ద మాస్టర్, మామ్ – సూపర్ ఉమెన్ అవార్డులతో పాటు ఎక్స్పో అనంతరం ఫ్యాషన్ షోని నిర్వహించనున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సెలబ్రిటీ వాళ్ళతో ఫ్రీ ఎడ్యుకేషన్ ఇప్పించడం ఎస్ బి ఎం ఎస్ అకాడమీ & సైమా బ్యూటీ ఎక్స్ పో వారికే సాధ్యం, అలాగే ప్రతి ఒక్కరికి ఇదొక సువర్ణావకాశాము, ఇండస్ట్రీ పెద్దలను కూడా సన్మానం చేయడం జరుగుతుంది అని ఆంధ్ర ప్రదేశ్ నాయిని బ్రాహ్మణ సంగం అధ్యక్షుడు సూరి బాబు చెప్పారు. అనంతరం బ్యూటీ ఎక్స్ పో పోస్టర్ను సంస్థ ప్రతినిధులు, పెద్దల సమక్షంలో విడుదల చేశారు. ఈ సమావేశంలో, లిల్లి (పాలకొల్లు), జ్యోతి (విజయవాడ),షహనా, ప్రణవి, రజియా, రుక్సానా, ఒంగోలు ఉదయ, సిరి, తదితరులు పాల్గొన్నారు.....



## మంత్రి కొల్లు రవీంద్రకు ఏపీటీఎఫ్ నాయకుల విన్నపం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆయాలకు జీతాలు చెల్లించాలని, వరద ముంపు ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు ఏపీటీఎఫ్ నాయకులు విన్నపం చేశారు. ఆయాలకు ఏప్రిల్,2024 నుండి నేటి వరకు 5 నెలలుగా జీతాలు లేకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని మచిలీపట్నంలోని ప్రజాదర్బార్‌లో మంత్రిని సంఘ నాయకులు కోరగా ఈ సమస్య తమ దృష్టిలో ఉందని త్వరలోనే జీతాలు చెల్లిస్తామని తెలిపారు. వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోని పాఠశాల విద్యార్థులకు బుక్స్ మొత్తం పాడైపోయిన దృష్ట్యా మరలా వారికి స్టూడెంట్ కిట్స్‌ను అందజేయాలని మంత్రిని సంఘ నాయకులు కోరారు. స్టూడెంట్ కిట్స్‌ను సిద్ధం చేస్తున్నామని త్వరలోనే విద్యార్థులకు వాటిని అందజేస్తామని మంత్రి తెలిపారన్నారు. మంత్రికి సమస్యలను తెలియజేసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.దస్తగిరి, రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లంకేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు నడకుదిటి రామబ్రహ్మం ఉన్నారు.

# వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** ఇటీవల కృష్ణ భారీ వర్షాలు బుడమేరు డ్రైన్ పొంగటం వల్ల ముంపుకు గురైన వరి పొలాలను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిశీలించారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలం దోసపాడు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పంట పొలాల్లో నేటికీ నీరు తగ్గక పోవడం పట్ల రైతుల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వేల రూపాయలు ఖర్చు చేసి నాట్లు వేశామని వరద కారణంగా తీవ్రంగా నష్టపోయామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో సహకారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఇళ్లలోనికి నీరు చేరిన ప్రాంతాలను ఆయన పరిశీలించి బాధితులను పరామర్శించారు. వారికి కూడా తగు నష్టపరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే కుమార్ రాజా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
సూర్య దినపత్రిక నందు
కంచికచర్ల, చందర్లపాడు,
ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో
పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999